## [illegible]

నమస్కారం మాస్టారూ. మా తలలు నెరిసి మెరిసిపోతూవుంటే, మీ తల ఇంకా నల్లగా నిగనిగలాడుతూనే వుంది. మీరు వాడే రంగేమిటి సర్?

బలేవాడివోయ్! తల నెరవలేదని నేను బెంగ పడిపోతూ వుంటే, రంగొకదండగా?

నెరిసిన తల వలన లాభమేంటి సర్?

ఒకటేమిటోయ్ అనేకం. ఇంగ్లీషు వాడే మన్నాడంటే "ది. గ్రే హెయిర్ షుడ్ బి రెస్పెక్టెడ్" అని-అనగా నెరసిన తల గలవాడిని గౌరవించుము అని అర్థం. అందుకే తల నెరసిన

## నెరిసిన తల

వాళ్ళకు ఆఫీసుల్లో పనులు అలా అలా ఆవులించే లోపల క్షణాలలో అయిపోతూ వుంటాయ్ సర్.

నెరసిన తలలు ఎండాకాలంలో తెల్ల గుడ్డ గొడుగు క్రింద దాగివున్న తలల వలె త్వరగా మాడవు. తల మాడకపోతే కోపం రాదు. కోపాన్ని జయించిన వాడు అజేయుడు.

ఇది రెండవ లాభం సర్.



కిక్కిరిసివున్న సిటీ లేదా ఆర్టీసీ బస్సులలో ఆడవాళ్ళ ప్రక్కన బైఠాయించే హక్కు, అవకాశం, ధైర్యం తల నెరసిన మగవాళ్ళకు రిజర్వుడు.

బ్రహ్మాండంగా, గిరీశంలా చెప్పారు సర్.

అవునోయ్ వెంకటేశం. ఇదే "మోడరన్ ఎడ్యుకేషన్", అనగా నూతన విద్య.

—అట్లూరు

అలాగ్గా ఈడనుండి ఎత్తి ఆడ పెట్టేస్తుంది. ఇనప దూలం నాలుగో అంతస్తుదాక లేచిందన్నా. అంతే! యాడ మిస్టేకు జరిగిందో ఏవో, దూలం జారిపోయిందన్నా. అమాంతంగా వొచ్చి ఈ నలుగురి మీద పడిందన్నా. నిలుచు కోనుండిన తావున్నే నలుగురు పానాలొదిలేసినారన్నా. వీళ్ళు గూడా అడిగినోళ్ళుకారు. పీనుగులు ఈడ పడుంటే పేగుల్ను నాలుగు బారల దూరాన పడుండాయి. ఇంజనీర్లు, కంపెనీ వోడు అందరూ పరుగెత్తుకుంటా వొచ్చినారు. ఎవురొచ్చి మాత్రం ఏవి జేస్తారు. పీనుగుల్ను ఈత చాపలో కుట్టి వాళ్ళ పెండ్లాల అడ్రసుకు పార్సిలు చేసేసినారు" అన్నాడు.

కంసాలి తన చేతిలోని బీడీ ఆరిపోయి ఉండడం గూడా గమనించకుండా తలవంచుకుని మౌనంగా కూర్చున్నాడు. కొలిమిలోని బొగ్గులు పూర్తిగ కాలి తెల్లగ మారి, తేలికై మంటల ఉరవడికి ఎగిరి పక్కలకు పడుతున్నాయి. బొగ్గులన్నీ పక్కలకు పడిపోవడంతో ఖాళీగా ఉన్న కొలిమి మోత పెడుతూ మండసాగింది. అది గమనించి పుల్లిగాడు తట్టలోనుంచి రెండు దోసిళ్ల బొగ్గులను తీసి కొలిమిలో పోశాడు. కొలిమి నిశ్శబ్దంగా మండసాగింది.

పుల్లిగాడు చేతులను తుడుచుకని "ఐతే బగిటన్నా నోట్లో రూకేసుకుని పని వెయాల్నే గాని చేసినదానికి వరుమానం ఉందన్నా. పొద్దున ఎనిమిది గంటలకు డూటిలో కెక్కుతాను. సాయంత్రం ఐదుగంటల్దాక పని. డూటీ అయిపోగానే ఇరవై రూపాయలు చేతిలో పడతాయి" అన్నాడు.

కంసాలి తలెత్తి "ఇరవై రూపాయలా? పొద్దున్నుంచి మాపిటేళదాక. పజ్జేస్తే ఇరవై రూపాయులా? అంతకన్న ఏవి గావాల?" అన్నాడు.

"అంతే ననుకున్నావా? ఓవర్ టైం అని ఒకటుంది. నీకు ఓపిక ఉంటే ఐదుగంటల తరవాత రాత్రి పది దాక పని చెయ్యొచ్చు. దానికి తనీగా ఇరవై రూపాయలు."

కంసాలి ముంజేతులను మోకాళ్ల చుట్టూ వేసుకుని కూర్చుని, "ఇంగ నీకు కావల్సిందే వుందిరా? ఈ లెక్కన నువ్వు ఒకటి రెండేండ్లలో మిద్దె కట్టేట్టుండావు" అన్నాడు.

పుల్లిగాడు సన్నగా నవ్వి, "మిద్దెలు కట్టే దానికి మనగుండా యాడవుతుందన్నా. కూటికి, గుడ్డకు సరిపోతుందంతే. ఒకర్ని దేహీ అనే పనుండదు" అన్నాడు.

కంసాలి కొలిమివైపు చేయి చూపించి, "నా కత జూడు, సంవత్సరంలో ఆర్నెల్లు పని దొరకదు. పని దొరికినప్పుడు కూలి గిట్టదు. ఇప్పుడీ కొడవండ్లు చేస్తే పెదనాయుడు ఏవిస్తాడు? కొడవలికి యాభై పైసలిస్తే జాస్తి. అంతకన్నా జాస్తి నేనడిగేదీలేదు. అడిగినా వాడిచ్చేదీ లేదు. ఇంగ మిగతా రైతుల పన్లు పుణ్యానికి చెయ్యాల్సిందే గాని, వరుమానం ఉండదు. కొరముట్టు చేసిస్తే కూలి యియ్యరు. నీకు రావల్సింది కళ్లం కాడకొచ్చి తీసుకో అంటారు. తీరా కళ్లం కాడికి పోతే అప్పులోడు గింజలు కొలస్తా ఉంటాడు. నేనింగ వొట్టి చేతుల్తో తిరుక్కోని రావల్సిందే" అని తల అడ్డంగా ఆడించి, "ప్చ్ ఊరిడిసి పెట్టినంత పుణ్యంలేదు. ఈ పల్లికొంపలో ఎంత గోజారినా మిగిలేదీ లేదు. మిట్టన పడేదీ లేదు" అన్నాడు.

పుల్లిగాడు అతని కళ్లలోకి సూటిగా చూస్తూ "ఐతే ఇంగేవి? నువ్వు కూడా బయల్దేరు. ఇద్దరం కలిసి యలబారదాం" అన్నాడు.

కంసాలి బిత్తర పోతున్నట్టు చూస్తూ "యాడికి?" అన్నాడు.

పుల్లిగాడు "యాడికేంది? పట్నం. మా సూపరైజరు నాకు బాగ తెల్సినోడే. నీ సత్తాకు తగిన పని ఇప్పిస్తా. నువ్వు నా మాదిర ఎడ్డోడివి కాదు. పనోడివి నీ యట్టాటోల్లకు మంచినీళ్లు తాగినంత సులభంగా పని దొరుకుతుంది. మా అయ్య వచ్చినాక నాలుగు మాటలు మాట్లాడేసి యలబారదాం. ఏ వంటావు?" అన్నాడు.

కంసాలి పుల్లిగాని చూపుల్ను తప్పించుకుంటూ దూరంగా చూస్తూ "అట్ట తెగవచేసే ధైర్యం ఉంటే ఎప్పుడో బాగు పడుందును. ఆ ధైర్యం లేకపోబట్టే గొర్రెతోక ముడ్డి చూట్టూ తిరిగినట్టు ఈ నారాగోరం బతుకు బతకలతా ఉండా" అన్నాడు.

పుల్లిగాడు అలాగే గుచ్చి చూస్తూ "అదే మాట మళ్లీ మళ్లీ అనుకుని ఏవిలాబం? ఇప్పుడు అయ్యేకత జూడు" అన్నాడు.

కంసాలి అతని చూపులకు భయ పడుతున్నట్టు తలవంచుకుని "నీకు గెవనముందో లేదో. పదేండ్ల కింద ఈ ఊళ్లో కంసల కుంటుంబాలు మూడుండె. ఇప్పుడు నేనొకడు మాత్రం. మిగిలినా., వాళ్లిద్దరు నాడే ఊరిడ్సి పోయిరి. ఒకడు తిరపతికి పోయి వర్కుషాపు పెట్టుకునె. ఇంగొకడు బెజవాడకు పోయి ఆడనే కాయమైపోయె. నేను పోయేటోడినైతే అప్పుడే